శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## రిలయన్స్ భూములను పరిశీలించిన అనిల్ అంబానీ



**ముత్తుకూరు, జనవరి 23, ప్రభాతవార్త** మండలంలోని కృష్ణాపట్నంలో రిలయన్స్ భూములను గురువారం రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనీల్ అంబానీ పరిశీలించారు. అనంతరం కోస్టాల్ ఆంధ్రా పవర్‌కు సంబంధించిన భూములను కూడా పరిశీలించారు. ఆయనతో పాటు నెల్లూరు జాయింట్ కలెక్టర్, రిలయన్స్ ప్రతినిధులు ఉన్నారు.

## తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు
### పాత నేరస్థుణ్ణి అరెస్టు చేసిన దర్గామిట్ట పోలీసులు
### రూ. 6 లక్షల విలువ చేసే సొత్తు స్వాధీనం



**నెల్లూరు క్రైమ్, జనవరి 23, ప్రభాతవార్త :** పగలు రాత్రి తేడా లేకుండా తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడే పాత నేరస్తుడిని దర్గా మిట్ట పోలీసులు గురువారం అరెస్టు చేశారు. అతని వద్ద నుండి రూ. లక్షల విలువ చేసే ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన సంబంధించిన వివరాలను గురువారం నగర డిఎస్పి సింధు ప్రియ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు దర్గా మిట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ మిలిటరీ కాలనీలో రామ్మోహన్ అనే అతని ఇంట్లో ఈనెల 13వ తేదీన గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ చేసినట్లు బాధితుడు దర్గామిట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న దర్గామిట్ట సీఐ మందా రోశయ్య తన సిబ్బందితో కలిసి పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మనం తోపుకు చెందిన పాత నేరస్తుడు గోపిశెట్టి సునీల్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. మిలటరీ కాలనీ జరిగిన చోరీతోపాటు మరో మూడు ప్రాంతాల్లో ముద్దాయి నేరాలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ముద్దాయి వద్ద నుండి రూ. ఆరు లక్షల విలువచేసే పదిన్నర సవర్ల బంగారు ఆభరణాలు, 50 గ్రాముల వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ రోశయ్య, ఎస్సై రమేష్ బాబులతోపాటు వారి సిబ్బందిని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

## నిరక్షరాస్యులకు కనీస అక్షర జ్ఞానం నేర్పించడమే ఉల్లాస్ లక్ష్యం
### డిఆర్‌డిఎ ప్రాజెక్టు డెరెక్టర్ నాగరాజకుమారి
### ఉల్లాస్ కార్యక్రమంపై ఎంపిడివోలు, ఎపిఎంలకు శిక్షణ




**నెల్లూరు, జనవరి 23, ప్రభాతవార్త - కలెక్టరేట్** జిల్లాలో నిరక్షరాస్యులకు కనీస అక్షర జ్ఞానం నేర్పించి అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డెరెక్టర్ నాగరాజకుమారి అన్నారు. గురువారం నెల్లూరు కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో ఉల్లాస్ కార్యక్రమం అమలుపై ఎండిపివోలు, డిఆర్‌డిఎ ఎపిఎంలకు వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఆర్‌డిఎ పిడి నాగరాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని పొదుపుసంఘాల్లో నిరక్షరాస్యులను గుర్తించి వారికి అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపరిచి కనీస అక్షర జ్ఞానం బోధించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో అక్షర కేంద్రాలకు అభ్యాసకులందరూ క్రమంతప్పకుండా విచ్చేసి అక్షరాలు నేర్చుకునేలా చూడాలని డిఆర్‌డిఎ సిబ్బందిని కోరారు. ఎంపిడివోలు ఈ కేంద్రాలను సందర్శించి కార్యక్రమ పురోగతిని పరిశీలించి, అక్షరాస్యత పెంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా అక్షరాస్యత శాతం పెంచేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని, అందరూ సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ఎస్.మహ్మద్ ఆజాద్ మాట్లాడుతూ జిల్లాలో పొదుపుసంఘాల్లోని 19178 మంది నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రత్యేకంగా రూపొందించిన పాఠ్య పుస్తకాలు, వీడియో పాఠాల ఆధారంగా వారికి సులువుగా అర్థమయ్యేలా వాలంటీర్ టీచర్ల ద్వారా అక్షరజ్ఞానం కల్పించనున్నట్లు చెప్పారు. వయోజనుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం వయోజన విద్యకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వయోజనవిద్య డిప్యూటీ డైరెక్టర్ ఎస్ మహ్మద్ ఆజాద్, శిక్షకులు శైలజ, మస్తాన్‌రెడ్డి, నారాయణరావు, రాజా, ఎంపిడివోలు, ఎంపిఎంలు పాల్గొన్నారు.

## చైర్మన్‌గా విజయకుమార్‌రెడ్డి



**నెల్లూరు,జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం** ఇండియన్ రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖలో మంత్రి నారాయణ రాజకీయాలు రసకందాన పడ్డాయి. ముందు నుంచే అనుకుంటున్నట్లు మంత్రి నారాయణ సహకారంతో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్‌గా వాకాటి విజయకుమార్‌రెడ్డిని ఎన్నుకున్నారు. వైసీపీ కి అనుకూలంగా ముద్రవేసి రెడ్ క్రాస్ ఎంసీ మెంబర్లుగా 5 మందిని మేనేజింగ్ కమిటీ సభ్యులుగా కలెక్టర్ ఆనంద్ తొలగించారు. అతటితో ఆగకుండా వారి ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేశారు. రెడ్ క్రాస్ పాలక మండలిలో ఇక మిగిలిన 10 మందితో చైర్మన్ ఎన్నికను కలెక్టర్ ఆదేశాలతో గురువారం కలెక్టరేట్లో డీఆర్వో ఉదయభాస్కర్‌రావు నిర్వహించారు. అయితేవారిలో కోశాధికారిగా ఉన్న సురేష్‌కుమార్ జైన్ సమావేశానికి హాజరు కాలేదు. మిగతా సభ్యులైన వాకాటి విజయకుమార్‌రెడ్డి, రంగయ్య నాయుడు, బయ్యా ప్రసాద్, యడవల్లి సురేష్, దాసరి రాజేంద్ర ప్రసాద్, గునుపాటి ప్రసాద్‌రెడ్డి, డి.రవిప్రకాష్, కలికి శ్రీహరిరెడ్డి, చామర్తి జనార్ధన్‌రాజులు హాజరయ్యారు. వీరందరూ వాకాటి విజయ్‌కుమార్‌రెడ్డిని చైర్మన్‌గా చామర్తి జనార్ధన్ రాజును వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. అలాగే సమావేశానికి హాజరు కాని సురేష్ కుమార్ జైన్‌ని కోశాధికారిగా కొనసాగించేందుకు తీర్మానించారు. ఎన్నిక జరిగేటప్పుడు కలెక్టర్ సమావేశానికి రాలేదు. విమర్శలు వస్తాయనుకున్నారో ఏమో ఎన్నిక నిర్వహణ డీఆర్వో చేత చేయించారు. ఎన్నిక అనంతరం కలెక్టర్ ఆనంద్ కలెక్టరేట్‌కి వచ్చారు. అప్పుడు ఎన్నికైన వారు మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ని కలిశారు.

**సభ్యత్వం తొలగింపుకుకోర్ట్ చెక్ :** రాజకీయ పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్నారనే కారణం చూపి, వైఎస్సార్‌సీపీ పరులుగా ముద్రవేసి ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు 5 మంది రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులను కలెక్టర్ తొలగించారు. దీంతో వారు కలెక్టర్ నిర్ణయం చట్ట నిబంధనలకు విరుద్ధమంటూ కోర్టుకు వెళ్లారు. దీంతో కోర్టు గురువారం మధ్యాహ్నం ఆ ఐదు మందిని మేనేజింగ్ కమిటీ సభ్యులుగా, అలాగే ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించడం కుదరదంటూ స్టే ఇచ్చింది. వారిని సభ్యులుగా కొనసాగించాలని పేర్కొంది. దీంతో కలెక్టర్ నిర్ణయానికి చెక్ పడింది. అధికారంతో కలెక్టర్‌పై ఒత్తిడి తెచ్చి మంత్రి నారాయణ తమను కమిటీ సభ్యులుగాన ప్రాథమిక సభ్యత్వాల నుంచి తొలగించేలా చేశారని తొలగించబడిన కమిటీ సభ్యులు ఆరోపించారు. కోర్టు తీర్పుతో తమకు న్యాయం జరిగిందని ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జనవరి23, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 1872 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 68.933టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 350, ఎన్‌ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2650, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.313 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# దేశంకోసం ప్రాణాలు విడిచిన వీరజవాన్‌కి కన్నీటి వీడ్కోలు







**కలిగిరి, జనవరి23, ప్రభాతవార్త :** కలిగిరి మండలం తెల్లపాడుకు చెందిన లింగుంట వెంకట నరసయ్య ఢిల్లీలో సిఆర్పీఎఫ్ దళంలో జవాన్‌గా పనిచేస్తూ మొన్న గుండెపోటుతో మృతిచెందాడు. అనంతరం బారత ప్రభుత్వం ఆవిషయం స్వగ్రామమైన తెల్లపాడులోని కుటుంభ సబ్యులకు వార్తను చేరవేసింది. గురువారం సిఆర్పీఎఫ్ జవాన్లు సమక్షంలో వెంకట నరసయ్య మృతదేహాన్ని పోలీసు బందోబస్తు మద్య స్వగ్రామానికి తీసుకువచ్చారు. మార్గమద్యంలోని తెల్లపాడు క్రాస్‌రోడ్డు నుండి 3కిలోమీటర్లమేర ప్రజలు బైక్‌ర్యాలీ, వాహనాల ర్యాలీలమద్యన మృతదేహాన్ని ఊరేగింపుగా గ్రామానికి చేర్చారు.మృతదేహాన్ని చూసిన బార్యా పిల్లలుకుటుంబ సబ్యులతో పాటు గ్రామస్తులు సైతం కన్నీరుమున్నీరుతో మృతదేశాన్ని అధికార లాంచనలతో శృశాన వాటికకకు చేర్చారు.కలిగిరి సిఐ వెంకట రమణ, యస్ఐఉమాశంకర్ల ఆద్వర్యంలో సిఆర్ఎఫ్ జవాన్లు ,గ్రామస్తులుమృ తదేహానికి దహన సంస్కారాలు గావించారు. పలువురు నేతలు మృతదేహానికి నివాళులు అర్పించి వెంకట నరసయ్య కుటుంబసబ్యులను ఓదార్చారు. కాగా చనిపోయిన వెంకట నరసయ్యకు బార్యయశ్విత , చిన్నపిల్లలు శ్రీనికేత్,ఇస్వాంత్‌లు ఉన్నారు. వీరి దు:ఖానికి అక్కడి ఉన్న వారందరూ చలించి పోయారు. తన బర్తను దేశరక్షణకు పంపితే ఇలాశవమై రావడంతో ఆతల్లి బాదను తీర్చేవారులేకుండా పోయారు. చూసి వారి గుండెలు సైతం వారి భాదలను కలసి వేసింది.

# కూటమి నేతలకు కొమ్ముకాస్తున్న అధికారులు




**నెల్లూరు రూరల్, జనవరి 23, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అధికారులు వారికి కొమ్ముకాస్తున్నారని దీనిపై న్యాయపోరాటానికి సిద్ధమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీకి సంబంధించినటువంటి నాయకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నట్టే, కూటమి నేతల కనుసన్నలలో అధికారులు కూడా పనిచేయడం అనేక సందర్భాల్లో వివాదాస్పదం కావడం జరిగింది విమర్శించారు. దానికి పరాకాష్టగా సాక్షాత్తు జిల్లాకు పరిపాలన అధికారిగా వ్యవహరించేటువంటి జిల్లా కలెక్టర్ తీసుకుంటున్నటువంటి నిర్ణయాలు అత్యంత వివాదాస్పదంగా తయారయ్యాయి అన్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్ళు చెప్పిన ప్రతి ఒక్కటి 24 గంటల్లోనే జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ద్వారా ఆర్డర్లు బయటకు వస్తున్నాయి. జిల్లా కలెక్టర్ స్థాయి పదవి నిర్వహిస్తున్నటువంటి అధికారి సమర్థవంతంగా రాగద్వేషాలకు అతీతంగా పక్షపాతాలు లేకుండా వ్యవహరించాలి. అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదన్నారు. రెడ్ క్రాస్ అనేటువంటిది ఒక అంతర్జాతీయ వాలంటరీ ఆర్గనైజేషన్, సేవా భావంతో యుద్ధాలు జరిగినప్పుడు అంతర్జాతీయ స్థాయిలో విశేషంగా సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పడినటువంటిది. ఆ సంస్థలో సభ్యులుగా ఏ వృత్తి వారైనా సేవా దృక్పథంతో ప్రజలకు రెడ్ క్రాస్ సేవలు అందించవచ్చు. ఏ నాడు రెడ్ క్రాస్ సంస్థలో రాజకీయం జోక్యం చేసుకోలేదు అని తెలిపారు. పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అనేటువంటి వ్యక్తి శాసనమండలి సభ్యుడు కాకమునుపు నుండే సేవా దృక్పదంతో రెడ్ క్రాస్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించి, నిధులు సమకూర్చి అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు, సొంత నిధులు ఖర్చు పెట్టి, కరోనా కాలంలో అనేకమంది ప్రజలకు సేవలు అందించాడు. జిల్లా కలెక్టర్ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, ఏకపక్షంగా, రెడ్ క్రాస్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి సానుభూతిపరుల ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించడం అన్యాయం. అంతర్జాతీయ సేవా సంస్థ అయిన రెడ్ క్రాస్ ఇచ్చిన గైడ్ లైన్స్ లో ఎక్కడా కూడా సభ్యుల ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసే హక్కు జిల్లా కలెక్టర్ కి లేదు అన్నారు. కలెక్టర్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాల వల్ల పేద ప్రజలకు సేవలందించే లక్ష్యంతో ఏర్పడిన రెడ్ క్రాస్ సంస్థలో చెడు సంప్రదాయానికి నాంది పలికేలా ఉన్నాయని తెలిపారు. జిల్లా ప్రజల అవసరాలను పట్టించుకోకుండా, మంత్రి నారాయణ స్వంత లాభం కోసం జిల్లా కలెక్టర్ పనిచేయడం దురదృష్టకరం అని తెలిపారు. కలెక్టర్ తన నిర్ణాయలపై ఇప్పటికైనా పునఃపరిశీలన చేసుకొని, సమాజంలో రెడ్ క్రాస్ సంస్థపై మరింత విశ్వాసం పెరిగేలా చేయాలని కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో న్యాయ పోరాటానికి సిద్ధ పడుతాం అన్నారు. జిల్లాలోని పేద ప్రజలకు సేవలందించే రెడ్ క్రాస్ లాంటి సేవా సంస్థను తెలుగుదేశం పార్టీ నీలినీడల నుండి కాపాడుకునేందుకు ప్రయత్నిస్తాం అన్నారు.

# కష్టకాలంలో పార్టీకి అండగా లోకేష్
### రెడ్‌బుక్ తెరవండి
### కార్యకర్తలకు భరోసా కల్పించండి



**నెల్లూరు, జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం** పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా పార్టీకి నారా లోకేష్ ఉన్నాడని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, మాజీ శాసనమండలి సభ్యుడు, సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్, టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్‌లు అన్నారు. గురువారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బాణాసంచా పేల్చి కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నేతలు కంభం విజయరామిరెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, డాక్టర్ జెడ్ శివప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అబ్దుల్ అజీజ్‌లు మాట్లాడుతూ నారా లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారు. ఎన్టీఆర్ మనవడిగా చంద్రబాబు తనయుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. నారా లోకేష్ యువగళంతో ప్రజల్లో విశ్వాసాన్ని నింపారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్యావ్యవస్థను నారా లోకేష్ గాడిలో పెడుతున్నారని చెప్పారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి తేవటంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని వివరించారు. వారసత్వం పేరుతో వ్యవస్థలను తప్పుదోవ పట్టించకుండా ఒక సిస్టంతో ముందుకు వెళ్తున్న నాయకుడు నారా లోకేష్ అని వెల్లడించారు. నారా లోకేష్ రెడ్‌బుక్ తెరవాల్సి ఉందే రాష్ట్రాన్ని నరక కూపంలోకి నెట్టేసిన వారికి గుణపాఠం చెప్పాల్సి ఉందేనని, అప్పుడే కార్యకర్తలకు విశ్వాసం కలుగుతుంది. రాష్ట్రం గాడిలో పడుతుంది దుర్మార్గులకు చరమగీతం పాడనున్నారని చెప్పారు. నారా లోకేష్ జన్మదినాన్ని పండుగలా చేసుకున్నాం. నారా లోకేష్‌ను చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారు నారా లోకేష్ రాష్ట్రానికి అమూల్యమైన నాయకుడిలా మారబోతున్నారని ఆయన అన్నారు. నాయకుడిగా మారాలంటే ప్రజల గుండెచప్పుడు వినాలి యువగళంతో వేల కిలోమీటర్లు తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకున్నారన్నారు. ఒక అనుభవమైన లెజెండ్ లీడర్ నాయకత్వంలో నారా లోకేష్ పని చేస్తున్నారని కొనియాడారు. యువగళంతో నారా లోకేష్ సత్తా చాటా ఉన్నారు. నారా లోకేష్‌ను హోప్ ఆఫ్‌ది ఆంధ్రప్రదేశ్‌గా ప్రజలు భావిస్తున్నారని వారు తెలిపారు. గతంలో నారా లోకేష్ మంత్రిగా ఉన్నప్పుడు అనేక అవార్డులు ఆయనను వరించాయన్నారు. తిరిగి అదే స్థాయిలో లోకేష్ పని చేస్తున్నారు ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవబోతున్నారు.పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాంసం మార్కెట్ల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,జనవరి 23, ప్రభాతవార్త:** వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాంసం మార్కెట్లలో సూచించిన అన్ని ప్రమాణాలను పాటించాలని, ప్రాంగణాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలియజేశారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 39 వ డివిజన్ చేపల మార్కెట్, మటన్ మార్కెట్ ప్రాంగణాలను కమిషనర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్కెట్లలో అవసరమైన మేరకు విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు ఇతర విద్యుత్ పరికరాలను ఏర్పాటు చేసి వ్యాపారస్తులకు, వినియోగదారులకు సౌలభ్యం కల్పించాలని సూచించారు. మార్కెట్ వ్యాపార సమయాల్లో ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా రద్దీని దృష్టిలో ఉంచుకొని రోడ్డు ఆక్రమణలకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వార్డు ప్లానింగ్ సెక్రటరీలకు సూచించారు. దుకాణాల ముందు బోర్డులు, సూచికలు వంటి వాటిని రోడ్లను ఆక్రమిస్తూ ఏర్పాటు చేయకుండా దుకాణాల ప్రాంగణాల్లోనే ఉంచుకునేలా నిర్వాహకులను హెచ్చరించాలని తెలియజేశారు. ప్రతి ఒక్క వ్యాపారస్తుడు తప్పనిసరిగా నగరపాలక సంస్థ నుంచి ట్రేడ్ లైసెన్సులు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనధికారికంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించడంతోపాటు నాటిన గుంజలను కూడా పూర్తిగా తొలగించేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ యస్.ఈ. రామ్మోహన్ రావు,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ వైద్యాధికారి డాక్టర్ మదన్ మోహన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అభ్యర్థులతో శిక్షణ పూర్తిచేసిన స్కిల్‌డెవలెప్‌మెంట్ సెంటర్

**నెల్లూరు,జనవరి23 ప్రభాతవార్త-విద్య** అధానీ ఫౌండేషన్ నైపుణ్యవిభాగమైన అదానీ స్కిల్ డెవలెప్‌మెంట సెంటర్ ఇటీవల కృష్ణపట్నం పోర్టులో 90రోజుల శిక్షణ కార్యక్రామన్ని అంతర్జాతీయ పార్టిసిపెంట్‌కి విజయవంతంగా నిర్వహించి తోలి శిక్షణను పూర్తిచేసిందని పోర్టు యాజమాన్యం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏఎస్‌డిసి యొక్క నౌక సంబందిత శిక్షణా కోర్సుల్లో అంతర్జాతీయ అభ్యర్దులతో కోర్సును పూర్తిచేయటం ఇదే ప్రధమమని తెలిపారు. ప్రపంచమంతా ఒక్కటేనని ఇది తెలియజేస్తుందన్నారు. ఈ బ్యాచ్‌లో టాంజానియా నుండి 10మంది, మన దేశం నుండి20మంది , విద్యార్దులు పాల్గొన్నారన్నారు. అక్టోబరు 2024 లోప్రారంబించిన ఈ శిక్షణా తరగతులు ప్రపంచ స్థాయి సముద్ర నైపుణ్యాలతో అబ్యర్దులను సన్నదం చేసేందకు ఉపకరిస్తుందని పేర్కొన్నారు. ఈ పాఠ్యాంశాలు క్రేన్‌ఆపరేటర్లు, హెవీ డ్రైవింగ్ , మెకానికల్ క్లస్టర్స్, లో శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. పోర్టులో ఫెలసిటిఅలో విద్యార్దులకోసం సర్టిపికేషన్‌ను సైతం నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధిపతి సిద్దార్ధ్, కార్గో హెడ్ విజయ్‌సింగ్ రాథోడ్, బద్రతా అధికారి కౌశల్‌సింగ్‌లు హాజరైయ్యారన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలిసిన సాయిప్రసాద్



**నెల్లూరు,జనవరి23,ప్రభతవార్త-కలెక్టరేట్** శ్రీపొట్టిరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్‌ను జిల్లా ఎస్సీఅండ్ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు ఐ.సాయిప్రసాద్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవలికాలంలో తాను చేసిన వివిధ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీఅండ్ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులుగా రెండవసారి ఎన్నికైన ఐ.సాయిప్రసాద్‌ను జిల్లాకలెక్టర్ అభినందించడం జరిగింది.

## రెడ్‌క్రాస్ అంశంలో హైకోర్టు తీర్పుతో న్యాయం గెలిచింది



**నెల్లూరు,జనవరి23 ప్రభాతవార్త-విద్య** గత కొద్ది రోజులుగా రెడ్ క్రాస్ లో అనేక విచార కర అంశాలు చోటుచేసుకున్నాయని, చివరికి హైకోర్టు ఉత్తర్వులతో న్యాయం గెలిచినట్లైందని తూరు ్పరాయలసీయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, రెడ్‌క్రాస్ మాజీ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. కోర్డు తీర్పు వెలువరించిన సందర్భంగా ఆయన గురువారం ప్రభాతవార్తతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ రెడ్‌క్రాస్ పాలకమండలిలోని తనతోపాటూ మలిరెడ్డి కోటారెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి, దామిశెట్టి సుధీర్ నాయుడు, గ్రంధం ప్రసన్న ఆంజనేయులులను పాలకమండలి నుండి తోలగించటంతోపాటూ వారి వారి ప్రాధమిక సభ్యత్వాలను రద్దుచేస్తూ ఉత్తర్వులు జారీచేశారన్నారు. దీనిపై తాము రాష్ట్రహైకోర్టును ఆశ్రయించగా పరిస్థితిని అర్ధంచేసుకున్న కోర్టు లంచ్‌మోషన్ పిటిషన్‌లో విచారణకు స్వీకరించటం జరిగిందన్నారు. రెండు అంశాలపై తాము కోర్టుకు వెల్లడం జరిగిందన్నారు. పాలకమండలిలో సభ్యులుగా కొనసాగటంతోపాటూ ఐదు మంది సభ్యుల సభ్యత్వరద్దును ఉపసింహరించుకోవాలని కోరామన్నారు. అలాగే నేడు హడావిడిగా జరిగిన రెడ్‌క్రాస్ ఎన్నికలను నిలుపుదల చేయ్యాలని కోర్డును కోరామన్నారు. తమ సభ్యత్వంను రద్దుచేస్తూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలపై హైకోర్టు స్టే విధించిందని, ఎన్నికల రద్దు అంశంపై 14 రోజుల తరువాత కౌంటర్ దాఖలు చేయ్యాలని కోర్టు సూచించిందన్నారు. ఈ ఉత్తర్వులతో న్యాయం గెలిచిందని, కోర్టులపై,న్యాయ వ్యవస్థపై నమ్మకం పెరిగిందన్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు.

## బోగోలులో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**బిట్రగుంట జనవరి 23 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు టిడిపి కార్యాలయంలో గురువారం రాష్ట్ర విద్యాశాఖ మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఎం నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్ సుదీర్ బాబు పార్టీ నేతలు మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, ఇందూపూరు రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నారా లోకేష్ భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకుంటూ ఉన్నత పదవులు అలంకరించాలనివారు ఆకాంక్షించారు. అనంతరం కేకును కట్ చేసి పంపిణిచేశారు.

## సంగంలో అట్టహాసంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**సంగం జనవరి 23 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలో నారాలోకేష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ జన్మదినం పురస్కరించుకొని నాయకులు కేకుకట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ గుండ్ల పల్లి శ్రీనివాస్యాదవ్ ఆధ్వర్యంలోఅట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్యాదవ్ మాట్లాడుతు యువగళం పాయాత్రతో నారాలోకేష్బాబు ఒక చరిత్ర సృష్టించారని ఆయన కొనియాడారు. విద్యాశాఖ, ఐటిశాఖకు ఆయన వన్నె తెచ్చారని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యశాలలో రొట్టెలు పండ్లు పంపిణి చేశారు. బాణా శ్రీనివాసులురెడ్డి, బాబు, పొనకాల హజరత్రెడ్డి, మెట్టు విజయకృష్ణారెడ్డి, బండా హరికిష్రెడ్డి, జెండాదిబ్బ నాయకులు ఫయాజ్, పవన్, చంద్రశేఖర్, నెల్లూరు పెంచలయ్య, గాంధీజనసంఘం కె.కృష్ణా, చెన్నవరపాడు సుధాకర్, పడమటిపాళెం నీటి సంఘం వైస్ చైర్మన్ మర్రి సందీప్, పెరమన నాయకులు పట్టాబిరామిరెడ్డి, కొరిమెర్ల ఆనందగౌడ్, సంగం టౌన్లో కాకు వెంకటేశ్వర్లుయాదవ్, కొరిమెర్ల శ్రీనివాస్చౌదరి, నూతలపాటి శ్రీనివాసులునాయుడు, పలువురు టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసం లోకేష్ జన్మదిన వేడుకలు



**సీతారామపురం జనవరి 23 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సీతారామపురం బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ 43 వ జన్మదిన వేడుకలను టిడిపినాయకులు కేకుకట్ చేసి బాణా సంచిని కాల్చి ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతో లోకేష్ బాబు యువగ ళం పాదయాత్రను కుప్పం నుండి విశాఖ పట్టణం వరకు 3వేల 2 వందల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని రాష్ట్ర మంత్రిగా రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకుచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు పోతుందని అలాగే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేతృత్వంలో నియోజకర్గం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు రామారావు, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్రాజు, మాజీ జడ్పిటిసి కలివెల జ్యోతి, నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, వెంగలశెట్టి వెంకటేశ్వర్లు, తురకా వెంకటేశ్వర్లు, పిడుగు రమేష్, ఎడమ ప్రవీణ్, సింగాల నాగేష్, కలివెల బాబు, నేలటూరు జాషువా, ఇజ్రాయిల్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశంలో ఎనలేని చైతన్యం తీసుకువచ్చిన "నేత నేతాజి"

### నేతాజీకి నివాళులర్పించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, జనవరి23 ప్రభాతవార్త :** దేశంలో ఎనలేని చైతన్యం తీసుకువచ్చిన నేత నేతాజి సుభాష్చ ంద్రబోస్ అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి టిడిపి కార్యాల యంలో గురువారం నేతాజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నేతాజి చిత్రప టానికి పూలమాలవేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హింసావాదంలో దేశస్వాతంత్ర్యంకోసం ఆయన పోరాడారన్నారు. ఇందుకోసం ఆజాద్హింద్ఫౌజ్ను స్థాపించారన్నారు. నిబద్ధత కలిగిన, నిస్వార్ధ, స్ఫూర్తిదాయకమైన నాయకులు నేతాజి అన్నారు. నేతాజి సుభాష్చంద్రబోస్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మనం నమ్మినదానికోసం అందరికి ఉపయోగపడేలా మనస్ఫూర్తిగా మనశాయశక్తులా ప్రయత్నించాలని, వెనకడుగు వేయరాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యార్ధిదశనుంచే స్వచ్ఛత, పరిశుభ్రత అలవాటుచేయాలి

### గ్రామీణబ్యాంకు సీనియర్ మేనేజర్ కె.అజమ్సింహారెడ్డి



**కావలి, జనవరి23 ప్రభాతవార్త :** విద్యార్థులకు విద్యార్థిదశనుంచే స్వచ్ఛత, పరిశుభ్రత అలవాటు చేయాలని ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు ప్రాంతీ య కార్యాలయం సీనియర్ మేనేజర్ కె.అజమ్సి ంహారెడ్డి పాఠశాల సిబ్బందిని కోరారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు కావలిశాఖ, జనతాపేటశాఖలు సం యుక్తంగా గురువారం కావలి వెంగళరావునగర్లోని ఏపిటిడబ్ల్యూఆర్ఇ గురుకుల పాఠశాలలో స్వచ్ఛత ఫక్వాడ 2025లో భాగంగా మొక్కలు నాటారు. సరళ రుణకేంద్రం కావలి విభాగం సీనియర్ మేనేజర్ జి.చంద్రశేఖర్రెడ్డి మాట్లాడారు. ఉద్యోగులకు అతితక్కువ వడ్డీకే గృహ, వాహన రుణసదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం బ్యాంకులో రిటైర్డ్ పండుగ రుణాలు క్యాంపైన్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి బ్రాంచి సీనియర్ మేనేజర్ పద్మలోచన్సేతి, కావలి జనతాపేటశాఖ మేనేజర్ కె.శ్రీకాంత్, సరళరుణకేంద్రం కావలి విభాగం అసిస్టెంట్ మేనేజర్ కె.రాజశేఖర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**వరికుంటపాడు, జనవరి 23 ,ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, యువ నేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చంద్ర మధుసూధ న్రావు, మండల ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జె లక్ష్మినారాయణ, జెడ్పిటిసి సభ్యుడు రావెళ్ల నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద కేకు ను కట్ చేసి తెలుగుదేశం శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో నారా లోకేష్ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర గిరిజన సొసైటి డైరెక్టర్ ఆవుల అరుణ, వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, జనసేన మండల అధ్యక్షుడు రసూల్ పఠాన్, నేతలు, చంద్ర వెంకయ్య, పొకా మహేష్, పొద మాధవ్రావు, నక్కలగండి డ్యాం చైర్మన్ వేమూరి మధు, వెంగళరావు, పీరయ్య, వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కర్నాటి రవీంద్రరెడ్డి జన్మదిన వేడుకలు



**సంగం జనవరి 23 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలో సీనియర్ తెలుగుదేశంనాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు నిర్వహించారు. జెండా దిబ్బ గ్రామానికి చెందిన తెలుగుదేశం యువనాయకులు కర్నాటి రవీంద్రరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి. ఆయనకు చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ ఫయాజ్, సూరాయపాళెం పవన్, నెల్లూరు పెంచలయ్య, గువ్వాడి చంద్రశేకర్, ఎస్.కె.సర్దార్, ఎస్డి సన్నావుల్లా, తాళ్లూరు కిషోర్ తదిరతులు పాల్గొన్నారు.

## అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేయండి: జెడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర



**వరికుంటపాడు, జనవరి 23, ప్రభాతవార్త :** అధికారులందరూ ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కారం చూపి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వరికుంటపాడు మండల జెడ్పిటిసి సభ్యుడు రావెళ్ల నాగేంద్ర అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ గవదకట్ల వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి వివిధ శాఖల పై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యుడు రావెళ్ల నాగేంద్ర మాట్లాడుతూ సచివాలయాల్లో అధికారులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రెవిన్యూ పరంగా రైతులు అధికంగా చుక్కల భూముల సమస్యను ఏదుర్కోంటున్నారని ,ఆ సమస్యలకు పరిష్కారం చూపాలని తహసీల్దార్ ను కోరారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి దేవనబోయిన మధు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరుకాకపోవడం దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న సమావేశానికి అయిన ప్రజా ప్రతినిధులు తప్పక హాజరైయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ రెవిన్యూ పరంగా ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ గొట్టిపాటి వేణుగోపాల్రావు, గండిపాళెం ప్రాజెక్టు చైర్మన్ వెంకట సుబ్బయ్య, ఈఓఆర్డి నాగూర్వలి, మండల కో ఆప్షన్ సభ్యుడు జిలాని భాష, పశు వైద్యాధికారి రాఘవేంద్రశర్మ, ఆర్డబ్లుఎస్ ఎఈ బ్రహ్మయ్య, ఎపిఓ అజంఖాన్, ఎఈ హౌసింగ్ ఎఫ్రాయిమ్, వైద్యాధికారిణి కరిష్మా, ఐసిడిఎస్ సూపర్ వైజర్ తేజశ్విని, ఎఈ ఆర్అండ్ బి మస్తాన్ ,పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగుల పిల్లలకు పలకలు, బలపాలు పంపిణీ



**కందుకూరు, జనవరి 23, ప్రభాతవార్త :** చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అంటూ నిరంతరం పేదవారి అవసరాలు తీర్చే దిశగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం గొల్ల రవికుమార్(ధర్మవరం), బొమ్మిశెట్టి శ్రీనివాసులు(శ్రీశ్రీనివాస మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్) సహకారంతో పట్టణంలో కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని పిల్లలకు పలకలు బలపాలు, అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందరభంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు(ఎల్ఐసీ ఏజెంట్)' మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు పలకలు అవసరమని తెలిసి మా గ్రూపులో పెట్టగానే వెంటనే స్పందించిన దాతలిద్దరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రవ్వా అరుణ పాల్గొన్నారు.

## క్వాడ్జ్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దు



**వరికుంటపాడు, జనవరి 23, ప్రభాతవార్త :** తమ గ్రామంలో మైకా, క్వాడ్జ్ తవ్వకాలకు ఎట్టి పరిస్థితుల్లోను అనుమతులు ఇవ్వవద్దు అంటూ మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామస్తులు గురువారం నిరసనకు దిగారు. తమ నివాసాలకు సమీపంలో, పంట పొలాలుకు దగ్గరగా కొంత మంది వ్యక్తులు రాజకీయ అండదండలతో తమను బెదిరిస్తూ అర్ధరాత్రులు యంత్రాలను తీసుకువచ్చి అక్రమంగా మైకా, క్వాడ్జ్ ఖనిజాలను తవ్వేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ తవ్వకాలు గాని జరిగితే తాము గ్రామాన్ని విడిచి వెళ్ళాల్సి వస్తుందంటూ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గ్రామ సర్వే నెంబర్ 230-1 లోని 10.20 ఎకరాలు మేత పోరంబోకు భూమిలోని 9.50 ఎకరాల్లో క్వాడ్జ్ తవ్వకాలు చేసేందుకు 2021 లో అనుమతులు పొందినట్లు ఓ కాంట్రాక్టర్ ఇటీవల గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రులు తవ్వకాలు చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. తవ్వకాలు చేసిన భూమిని గ్రామస్తులు తిరిగి చదును చేసి అక్కడి కి యంత్రాలు రాకుండా రోడ్డుకి అడ్డంగా గోతిని సైతం తీసి తమ గ్రామంలో ఎలాంటి మైనింగ్ తవ్వకాలు జరుపవద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం లో తవ్వకాలు జరిపితే తమ నివాసాలు ఉండవని, మూగజీవాలు సైతం తిరిగే పరిస్థితి లేదని, అలాగే దగ్గరలోనే నాగరపమ్మ అమ్మవారి ఆలయం సైతం ఉన్నదని కాబట్టి జిల్లా అధికారులు స్పందించి తమ జీవితాలను నాశనం కాకుండా మైనింగ్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వవద్దని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**కొడవలూరు (విడవలూరు), జనవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సారథ్యంలో ముంగమూరు శ్రీహరి రెడ్డి, జీవన్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మండలం పద్మనాభ సత్రం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పట్ల, రాష్ట్ర అభివృద్ధి కోసం నిత్యం అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున శ్రీకారం చుడుతున్న లోకేష్ బాబు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జొన్న శివ, పల్లం సురేష్ రెడ్డి, సతీష్ రెడ్డి, దాసరి పవన్ కుమార్, కోవూరు వెంకీ, నక్క రవి, కాకాని మురళీకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ జన్మదిననికి భారీ కేక్ను కట్ చేసిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కందమూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, 42 కేజీల భారీ కేక్ ను టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కట్ చేసి నారా లోకేష్కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇబ్బంది పడుతున్న రోజుల్లో, వాళ్ళందరికీ రక్షణ కవచంగా నిలబడ్డ నాయకుడు నారా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి వైసిపి పార్టీని అంతమొందించి అధికారంలోకి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు శక్తి వంచన లేకుండా నారా లోకేష్ కృషి చేశారన్నారు. మరొకసారి మా యువనాయకులు గౌరవ మంత్రివర్యులు నారా లోకేష్కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ, ఆ దేవుడి ఆశీస్సులతో వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు, మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, టిడిపి మండల కన్వీనర్ మముజుల ప్రదీప్, టిడిపి నాయకులు చిన్న పెంచల నాయుడు, పెద్ద పెంచల నాయుడు, ఉప సర్పంచ్ మధు, టిడిపి నాయకులు సింహాద్రి నాయుడు, సునీల్ నాయుడు, రామానాయుడు, ఈశ్వరయ్య, మహేష్ నాయుడు, నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ సర్టిఫికెట్లు సకాలంలో చేయించుకోవాలి



**కావలిరూరల్, జనవరి23 ప్రభాత వార్త :** ఫెన్షనర్స్ అసోసియే షన్ కార్యాలయంనందు ముమ్మ రంగా లైఫ్సర్టిఫికెట్లు చేయబడు తు న్నాయని ప్రతిఒక్క ఫెన్షనర్ దారుడు లైఫ్సర్టిఫికెట్లు సకాలంలో చేయించుకోవాలని కావలి తాలూకు ఫెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య గురువారం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి ఫెన్షనర్స్ అసోసియేషన్నందు లైఫ్సర్టిఫికెట్లు చేయబడుతున్నాయని ఆధార్, ఫోన్ను తప్పక తీసుకురావాలని తెలియచేశారు. ఫింగర్ప్రింట్ డివైస్ పనిచేయకపోయినా, ఫోన్ద్వారా ఫేస్ఆర్డి యాప్ద్వారా లైఫ్సర్టిఫికెట్లు నిరాటంకంగా చేయడం జరుగుతుందని తెలియచేశారు. ఆదివారం కూడా లైఫ్సర్టిఫికెట్లు చేయబడుతాయని ఫెన్షనర్దారులు వచ్చి లైఫ్సర్టిఫికెట్లను చేయించుకోవాలని తెలియచేశారు.

## ఉత్తమ యాజమాన్య పద్ధతులపై పొగాకు రైతులకు అవగాహన



**కందుకూరు, జనవరి 23, ప్రభాతవార్త :** కందుకూరు 27వ పొగాకు వేలం కేంద్రం పరిధిలోని వలేటివారిపాలెం మండలం అమ్మపాలెం గ్రామంలో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై గురువారం రైతులకు అవగాహణ శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న 2024-25 పంట కాలానికి సంబంధించి ఉత్పత్తి, ఆకు రెలుచుట, క్యూరింగ్, గ్రేడింగ్ బేల్లు కట్టడం మొదలగు విషయాల మీద రైతులకు బోర్డు అధికారులు, సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేలం కేంద్రం నిర్వహణాధికారి బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో పొగాకు ఉత్పత్తిపై రోజు రోజుకు ఆంక్షలు పెరుగుతన్న నేపథ్యంలో పొగాకు పంటను నమ్ముకున్న రైతు సోదరుల ఉనికి, అభ్యున్నతిని వివరించారు. పాటించాల్సిన మార్గదర్శకాలు వివరించారు. అదే విధంగా ఉత్తమ యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అనంతరం పొగాకు రైతులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ క్యాక్రమంలో బోర్డు సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో ఫ్యామిలీ డాక్టర్ల కాన్సెప్ట్ కార్యక్రమం

**ఉదయగిరి, జనవరి 23, ప్రభాతవార్త :** ఉదయగిరి పట్టణంలోని బిట్టు వన్ సచివాలయం పరిధిలో ఎంపీడీఓ కార్యాలయంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గండిపాలెం పీహెచ్సీ వైద్యురాలు శివ కల్పన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందించే వైద్య సేవలను రోగులకు బీపీ, షుగర్, రక్త హీనత పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేస్తారని అన్నారు.

## నారా లోకేష్ బాబు 43వ పుట్టిన రోజు వేడుకలు



**ఉదయగిరి, జనవరి 23, ప్రభాతవార్త :** మండల కేంద్ర మైన ఉదయగిరిలో టీడీపీ మండల కన్వీనర్ బయన్న యాదవ్ ఆధ్వర్యంలో గురు వారం తెలుగుదేశం పార్టీ జాతీ య ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు 43వ పుట్టిన రోజు వేడుకలను ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో మండల కన్వీనర్ సీహెచ్ యావ్ ఆధ్వర్యంలో 43 కిలోల భారి కేక్ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జడ్పీ మాజీ చైర్మన్ పి.చంచల్ బాబు యాదవ్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చంచల బాబు మాట్లాడుతూ నారా లోకేష్బఆబు యువగళం పాదయాత్రను కుప్పం నుంచి విశాఖపట్నం వరకు 3200 కిలోమీటర్ల పాదయాత్ర చేశారని రాష్ట్ర మంత్రిగా రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకువచ్చారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ నాయకుడు నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు పోతుందని అలాగే మన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలియజేశారు. యువ నాయకులు నారా లోకేష్బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీహెచ్ బయన్న మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సైక్రియాస్ షేక్ రియాజ్, నల్లిపోగు రాజా సందాని, బొజ్జ నర్సింలు టీడీపీ మండల ఉపాధ్యక్షులు నల్లిపోగు నరసింహులు, సాయికుమార్రెడ్డి, బత్తిన వెంకటేశ్వర్లు, బ్రహ్మారెడ్డి, రమణారెడ్డి, యువ నాయకులు శివకృష్ణ, జల్సా యాదవ్ రామ్మోహన్, సంధాని, తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**జలదంకి, జనవరి23, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనయుడు విద్యా, ఐటి శాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం జలదంకిలో ఘనంగా జరిగాయి. మండల కూటమి నేతలు పెద్దసంఖ్యలో హాజరైన ఈకార్యక్రమం స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో ఆనందోత్సాహాల మధ్య వేడుకగ జరుపుకున్నారు. కేక్ కట్చేసి యువనేతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం నేతలు ప్రసంగించారు. ఈసందర్బంగ లోనేష్బాబుకుజేజేలు పలికారు. కోటి మంది సభ్యత్వం నమోదులో నారావారి వంశాంకురం నవశకనానికినాందిపలికారని కీర్తించారు. యువతరానికి స్ఫూర్తిగ అంచనాలకు అందనంతగ తన మంత్రిపదవికి వన్నెతెచ్చారని శ్లాఘించారు. అంతే కాకుండ కష్టకాలంలో పార్టీకి అండగ వున్న కార్యకర్తల సంక్షేమానికి పాటుపడుతు తనదైన శైలిలో దూసుకుపోతున్నారని కొనియాడారు. యువగళ రథసారదిగ పార్టీకి జవసత్వాలు నింపి తెలుగుదేశంపార్టీ అదికారంలోకి వచ్చేందుకు లోకేష్బాబు చేసిన కృషి ఎనలేనిదనిఅన్నారు. భవిషత్ రాష్ట్ర ఆశాకిరణంగ అభివర్ణించారు, ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పులిగుంట మధుమోహన్రెడ్డి, తెలుగుయువత అధ్యక్షుడు మునగాల తిరుమలరెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, పచ్చా పెంచలనాయుడు, కొర్రపాటి రామారావు, ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య, డాక్టర్ పివి రమణయ్య, గంటా అశోక్, గంటా సుబ్బానాయుడు, బిజెపి మండల అధ్యక్షుడు ముడి కిషోర్రెడ్డి, వడ్డే శ్రీనాథ్రెడ్డి, చల్లా హనుమారెడ్డి, వంటేరు రాకేష్రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు తోట మురళి, సుదీర్, జాజుల శివరామయ్య, వింతా సుబ్బారెడ్డి, స్వర్ణా కొండపనాయుడు, ఇమాన్య, తిరుపతయ్య తదితర నాతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోరీ సొత్తు రికవరీ నిందితుడు అరెస్ట్

**బిట్రగుంట జనవరి 23 ప్రభాతవార్త:** బోగోలు మండలం తెల్లగుంట రోడ్ వద్ద ఈనెల 19న నెల్లూరు బాలాజీనగర్ కు చెందిన లారీ ఓనర్ పతంగి వెంగయ్య ను మద్యం దుకాణం కు తీసుకోని వెళ్తానని చెప్పి బైకు పైన సముద్రాల క్రాంతి ఎక్కించుకొని వెళ్లి వెంగయ్య ను బెదిరించి 5 వేల రూపాయలు తీసుకొన్నారు అని బిట్రగుంట ఎస్ఐ భోజ్యానాయక్ తెలిపారు. దీంతో బాధితుడు పిర్యాదు మేరకు ఆనవాలును బట్టి స్టేషన్ రికార్డు లను పరిశీలించి సముద్రాల క్రాంతి అని గుర్తించడం జరిగిందన్నారు. నిందితుడిని గురువారం మండల తహసీల్దార్ ఎదుట హాజరు పరిచిఅరెస్ట్ చేసి 5 వేల రూపాయల నగదు, నిందితుడు ఉపయోగించిన మోటార్ బైక్ ను స్వాధీనం చేసుకొన్నామన్నారు. నిందితుడు గతంలో సిద్దనపాలెం పొలాలలో గేదల చోరీ కేసులో కూడా నిందితుడని ఎస్ఐ తెలిపారు.

## దాడిచేసిన వారిని అరెస్టు చేయాలంటు రాస్తారోకో

**కలువాయి జనవరి 23 ప్రభాతవార్త :** మండలంలోని వెరిబొట్లపల్లిలో ఈనెల 18 వ తేది మాదిగ యువకులపై జరిగిన దాడి విషయంలో సరైన న్యాయం చేయలేదని ,మాదిగలపై దాడి చేసిన వారిని ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడానికి నిరసిస్తు గురువారం ఎమ్మార్పీఎస్, ఎం ఎస్పి నేతలు కలువాయిలో రాస్తారోకో నిర్వహించారు. ఎంఎస్పి జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నూరిపాక ఉదయ్కృష్ణామాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మంద పెంచలయ్య మాదిగలు మాట్లాడుతు మాదిగలపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అన్నారు. మాదిగ యువకులుపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరగని పక్షాన ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో పెద్దఎత్తున పోరాటం చేపడతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తీర ప్రాంతం లో త్రివర్ణ పతాకం ఆవిష్కరణ

బిట్రగుంట జనవరి 23 ప్రభాతవార్త: కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి (బోర్డర్ మేనేజ్మెంట్ అధ్యక్షతన తేది 24.12.2024న జరిగిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశములో (భారతదేశం, న్యూ ఢిల్లీ ప్రదానకార్యా దర్షులు మరియు తీర రాష్ట్రాలు /కేంద్రపాలిత ప్రాంతముల నిర్వహకులతా) హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలియజేసిన ద్వీపాల జాబితాప్రకారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తీర ప్రాంతములలోని మొత్తం 32 ద్వీపాలకు సంబంధించి ఎస్పిఎస్ఆర్ నెల్లూరు సిఎస్పిఎస్ పరిధిలోని 3 ద్వీపాలలోని , బోగోలుమండలం లోని( లక్ష్మి పురం సమీపములో) 1.పాతూరు ద్వీపం శ్రీ లంక ద్వీపములో 2025 జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా గురువారం భారత దేశ త్రివర్ణ జెండా ఎగుర వేయటం జరిగినది. ఈ కార్యక్రమములో ఇస్కపల్లి మెరైన్ సీఐ అయిన డి. ప్రసాద్ గారు, వారి ఎస్సై లు మరియు సిబ్బంది కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన పాపారావు గారు, బిట్రగుంట ఎస్సై భోజ్యా నాయక్ కోస్టల్ గార్డ్ ఆఫీసిర్ మరియు సిబ్బంది, బోగోలు తహసీల్దార్ సురేష్ కుమార్ ఎమ్పిడిఒ సుబ్రహ్మణ్యం , , ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కావలి, కావలి మత్స్య శాఖ ఎఫ్డిఒ అధికారులు హాజరైనారు.

## లోకేష్బాబుకు జన్మదిన శుభాకాంక్షలు

**కందుకూరు, జనవరి 13, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మాత్యులు నారా లోకేష్బాబుకు కందుకూరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా శివరాం మాట్లాడుతూ లోకేష్బాబు రాజకీయంగా పరిణితి చెందాడని, రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీకి మంచి నాయకత్వం కలిగిన నాయకుడు దొరికాడని మంత్రిగా తానేదో నిరూపించుకున్నాడని లోకేష్పై ప్రశంసల వర్షం కురిపించారు. రాష్ట్రానికి కావాల్సిన పరిశ్రమలను తీసుకురావడంలో సక్సెస్ అయ్యాడని తద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపటంలో లోకేష్బాబు ముందు వరుసలో ఉన్నారని అభినందించారు.

## ముందుగా గణతంత్ర వేడుకలు

**విడవలూరు, జనవరి 23, ప్రభాతవార్త:** మండలం తీర ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కోస్ట్ గార్డ్స్, మెరైన్ పోలీస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక తాసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో నగేష్ కుమారి, ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ఊటుకూరు పల్లెపాలెం, పాతపాల దిబ్బ, జీలుగుల దిబ్బ ల నందు రాబోవు గణతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగుర వేసినారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆవుల వాసు, కోస్ట్ గార్డ్స్, మెరైన్ సీఐ ప్రసాద్, ఈఓపీఆర్డి మస్తాన్ ఖాన్, పంచాయతీ సెక్రెటరీ చారుముడి, ఎఫ్ డి ఓ, ఫిషరీ అసిస్టెంట్ మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చేత కేకు కట్ చేయించి లోకేష్ జన్మదిన వేడుకలు



**బుచ్చి జనవరి 23 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని పెద్దూరు సౌత్ స్కూల్ నందు తెలుగుదేశంనాయకులు,బుచ్చి సిహెచ్‌సి డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి విద్యార్థుల చేత కేకు కట్ చేయించి విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలు అట్టహాసం నిర్వహించారు.ఈ సందర్భంగా కోదండరామిరెడ్డి మాట్లాడుతు విద్యాఖామంత్రిగా,ఐటి శాఖ మంత్రిగా నారా లోకేష్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కాంక్షించారు.కేకును కట్ చేసి విద్యార్థులకు తినిపించారు.

## వెంకారెడ్డికి నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే



**కావలి, జనవరి23 ప్రభాతవార్త :** కావలి పట్టణం ముసునూరు రాఘవేంద్ర కాలనీలో నివసిస్తున్న పాలవెల్లి వెంకారెడ్డి మృతిచెందారన్న విషయం తెలుసుకుని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి గురువారం ఆయన నివాసానికి వెళ్లారు. వెంకారెడ్డి భౌతికకాయంపై పూలమాల ఉంచి నివా ళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢసా నుభూతిని వ్యక్తంచేశారు. ఆయన వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న పలు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి, జనవరి 23 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఈ నెల 28వ తేదీ కావలిలో పర్యటిస్తున్న సందర్భంగా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న పలు పనులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి గురువారం పరిశీలి ంచారు. వెంగళరావునగర్‌లోని పట్టణ ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించారు. ప్రారంభో త్సవాన్ని సిద్ధంచేయాలని అధికారులను ఆదేశం చారు. కావలి కొత్తశివాలయంనుండి ఇందిరమ్మ కాలనీ, అక్కడనుండి రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి మీదుగా ముసునూరు కనెక్టివిటీని ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న ఉర్దూఘర్, షాదీఖానాను పరిశీలించారు. తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. వంటేరు వరదారెడ్డి పార్క్ పరిశీలించారు. పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు నడవడానికి వాకింగ్‌ట్రాక్, కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. కావలి మినీస్టేడియంను పరిశీలించారు. 30 అడుగుల వెడల్పులో వాకింగ్‌ట్రాక్ ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, డీఈ సాయిరాం, టీపీఓ వివేకానంద, టిడిపినేతలు, తదితరులు పాల్గొన్నారు.

## నాగులవరం పంచాయతీ కార్యదర్శి ఆగడాలు

**బిట్రగుంట జనవరి 23 ప్రభాతవార్త:** బోగోలు మండలం నాగులవరం పంచాయతీ కార్యదర్శి ఆగడాలు శృతి మించిపోతున్నాయి. ప్రజల అవసరాలకోసం ఇంటిపన్ను బకాయిలు చెల్లిస్తామని సచివాలయం కు వెళితే అదనంగా డబ్బులు ఇస్తేనే కట్టించుకోంటానని లేకపోతే సిబ్బంది ఇంటివద్దకు కలెక్షన్ కోసం వచ్చినప్పుడే కట్టండి అని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నాడు. కార్యాలయపనివేళల్లో మద్యం సేవించి రభస సృష్టిస్తున్నారు. ఎవరైనా ఇదేమని ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులు, విధినిర్వహణలో అడ్డంకులు కలిగించారాని కేసులు పెడతానని బెదిరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి ఆగడాలపై సోషల్ మీడియా లో వీడియోలు ట్రోల్ అవుతున్నా ఉన్నతాధికారులు స్పందించకపోవడంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

## అన్ని దానాల్లో కల్లా అన్నదానం గొప్పది



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడంలో గొప్ప సామాజిక సంతృప్తి ఉందని కోవూరు మండల టీడీపీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి తెలిపారు. కోవూరులోని వీరాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు ఈ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించడం జరిగిందన్నారు. ఐటీ శాఖ మంత్రిగా నారా లోకేష్ సారధ్యంలో దావోస్‌లో జరిగిన సదస్సులో ఎన్నో కంపెనీలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచి పోతుందన్నారు. అంతకుముందు కేక్ కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. యువనాయ కులు బెల్లంకొండ విజయ్‌కుమార్, శ్రీనివాసులు, సాయి, గోవిందు, టవి కుమార్,రాజా, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## చేజర్ల పరామర్శ



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామ టీడీపీ నాయకుడు పసుపులేటి శ్రీనివాసులు తండ్రి వెంకటసుబ్బయ్య ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు వేగూరులోని వారి నివాసంలో గురువారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి వెంకటసుబ్బయ్యకు ని వాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆయన వెంటటీడీపీ నాయకులు జనా ర్థన్,విజయ్, మదన్, రవి, లక్ష్మయ్యలు ఉన్నారు.

## శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :**మండల పరిధిలోని అన్ని గ్రా మాల్లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను ఆయా గ్రామా ల్లో ఉన్న పాడి రైతులు పూర్తిస్థా యి లో సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ మౌర్యతెలిపారు.కోవూరు మండ లం గంగవరం గ్రామంలో గురువారం నిర్వహిం చిన పశు ఆరోగ్య శిబిరంలో డాక్టర్ ప్రీతి పాల్గొని పశు వులకు నట్టలనివారణ మందును డీవార్మింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి మాట్లాడుతూ ఇటువంటి శిబిరాలనుపాడి రైతులు ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సుమిత్రమ్మ, పాడి రైతులు ఉన్నారు.

## రిపబ్లిక్ డేకు రిహార్సల్



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠ శాలలో రానున్న రిపబ్లిక్ డేకు సంబంధించి విద్యార్థులకు ప్రత్యేకంగా దేశభక్తి నృత్య ప్రదర్శనపై సంగీతం ఉపాధ్యాయురాలు ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. ఈ మేరకు గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు జాతీయ భావం కలిగిన నృత్యాన్ని విద్యార్థులకు రిహార్సల్ రూపంలో అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## ఎల్‌సీడీసీ సర్వే పారదర్శకంగా చేపట్టాలి



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న ఎల్‌సీడీసీ సర్వేను పారదర్శకంగా చేపట్టేలా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో జరుగుతున్న ఈ సర్వే కార్యక్రమాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే చేస్తున్న బృందం సభ్యులు ఇంటింటికీ వెళ్లి ఈ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా స్పర్శ లేని మచ్చలు ఉంటే అటువంటి వారిని గుర్తించి వారికి సకాలంలో తగు మందులు అందించి వారికి అంగవైకల్యం రాకుండా సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి 2వ తేది లోగా ఈ ఎల్‌సీడీసీ సర్వే కార్యక్రమాన్ని నూరుశాతం పూర్తిచేసేలా వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, సూపర్‌వైజర్లు ఎస్‌కే ఇలియాజ్ , సత్యనారాయణ, డీపీసీ విజయ్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**మర్రిపాడు, జనవరి23,ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్, మానవ నరుల అభివృద్ధి శాఖామంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుక లను రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనా రాయణరెడ్డి సూచనల మేరకు మర్రిపాడు మండల కేంద్రమైన మర్రిపాడులో గురువారం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా మర్రిపాడు సెంటర్‌లోని అభయాం జనేయస్వామి ఆలయంలో లోకేష్ పేరుమీద పూజలు నిర్వహించి కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు .ఈ కార్యక్రమంలో తిక్కవరం గ్రామ టిడిపి అధ్యక్షుడు మాడుపూరి చంద్రబాబు, మర్రిపాడు టిడిపి అధ్యక్షుడు ఖాఖాపురం సురేష్, కోట విజయభాస్కర్‌రెడ్డి, సన్నువారిపల్లి యువనాయకులు గుమ్మరవీంద్రరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కన్నెమరకల వెంకటేశ్వర్లు, ఎస్.డి.గౌస్‌బాష, ఎంపులూరి రమేష్, జడపల్లి అంజి, కన్నెలూరి ఏడుకొండలు, కన్నెలూరి హరీష్, కన్నెలూరి చంద్రబాబు, నిరంజన్ టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన ఆత్మకూరు టీచరమ్మ



**ఆత్మకూరు, జనవరి23,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న వేలూరు భారతికి యోగి వేమన విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రధా నం చేసింది. విశ్వవిద్యాలయం తెలుగు ప్రొ ఫెసర్‌గా ఉంటూ “ఒక శతాబ్దపు రాయలసీమ కథానికి స్త్రీ ” అనే అంశంపై ఆమె చేసిన పరిశోధ నకు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రస్తుతం ఆత్మకూరు బాలికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. తమ పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న భారతికి డాక్టరేట్ లభించడంపట్ల పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. యుటిఎఫ్ లీడర్లు భారతిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**వింజమూరు, జనవరి23,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , ఐటి , విద్యాశాఖామంత్రి , యువ నేత నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఉదయగిరి ఎమ్మెల్యేకాకర్ల సురేష్ ఆదేశాల మేరకు వింజమూరులోని టిడిపి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకత్వంలో జరిగిన ఈకార్యక్రమంలో నాయకులు జన్మదిన కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి జిందాబాద్, యువనేత లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి చంద్రబాబు నాయుడు జిందాబాద్, ఉదయగిరి ముద్దుబిడ్డ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ టిడిపి కష్టకాలంలో ఉన్న పరిస్థితుల్లో యువగళం పేరుతో పాదయాత్రను ప్రారంభించి సుమారు మూడువేల కిలోమీటర్లునిర్వహించి టిడిపినాయకుల్లో, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి దిగ్విజయంగా పాదయాత్రను పూర్తిచేసిన నేత మన యువ నాయకుడు లోకేష్‌బాబు అన్నారు. విజయం ఉన్న చోట కాకుండా అపజయం ఉన్నచోట విజయాన్ని సాధించిన నేతగా అభివర్ణించారు. ఐటి, విద్యాశాఖామంత్రి గా రాష్ట్రానికి విశిష్ట సేవలందిస్తున్న మంత్రి నారా లోకేష్‌బాబు భవిష్యత్తుల్లో ఇంకా ఉన్నతమైన పదవులు అలంకరించి రాష్ట్రానికి దిశనిర్దేశం కావాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా రోగులకు పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగిరెడ్డి , సొసైటీ మాజీ అధ్యక్షుడు జూపల్లి రాజారావ్, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, చింతలపాళెం సర్పంచ్ దాట్ల రమణారెడ్డి, దాట్ల కృష్ణారెడ్డి, పాములపాటి మల్యాద్రి, నీలం పెరుమాళ్ళు, జనసేన మండల అధ్యక్షుడు బందారు సత్యనారాయణ, మంచాల శ్రీనివాసులునాయుడు, గున్నం శ్రీనివాసులు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతీ యువకులు జాబ్‌మేళా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న వైకేఆర్అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా జాబ్‌మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని నిరుద్యోగ యువత ఉపయోగించుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ జాబ్‌మేళాకు 41 మంది సభ్యులు హాజరు కాగా అందులో 19 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ డీఎస్‌డీవో అబ్దుల్ ఖయ్యూం తదితరులు ఉన్నారు.

## రెయిన్ గేజ్ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** కోవూరులోని తాలూకా కార్యాల యం ప్రాంగణంలో ఉన్న రెయిన్ గేజ్ ప్రాంతాన్ని గురువారం డిప్యూ టీ స్టాటికల్ ఆఫీసర్ జి. ఇందిరమ్మ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భ ంగా ఆమె రెయిన్ గేజ్ ప్రాంతాన్ని పరిశీలించి ఈ ప్రాంతాన్ని ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని , ఎక్కడా కూడా ఈ ప్రాంతంలో చెట్లు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోవూరు ఏఎస్‌వో చంద్రశేఖర్‌కు సూచించారు. అనంతరం కార్యాలయంలో పలు రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఎంఎస్ఎంఈ సర్వే పారదర్శకంగా నిర్వహించాలి



**కోవూరు జనవరి 23 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో జరుగు తు న్న ఎంఎ స్ఎంఈ సర్వేను ఎంపీడీవో శ్రీహరిరెడ్డి ఆక స్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సర్వే చేస్తున్న గ్రామ సచి వాలయ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ప్రభు త్వ ఆదేశాల మేరకు చేపడుతున్న ఈ సర్వేను పారదర్శ కంగా చేపట్టేలా సచివాలయ ఉద్యోగులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేగూరు హజరత్ నాయుడు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## కండలేరులో 55.336 టీయంసీల నిటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు),జనవరి23ప్రభాతవార్త గురువారం ఉదయానికి55,336 టీయంసీల నిటిమట్టం నమోదు అయి నట్లు కండలేరు ఇంజ నీరింగ్ అధికారులు తెలిపారు. ఇందు లో సోమశిల.కండలేరు వరదకాలువ ద్వారా 180క్యూసె క్కు లు ఇన్‌ఫ్లోగా జళాశయంలోకి వస్తుండగా అవుట్‌ఫ్లోగా జళాశ యం హెడ్ రెగ్యులేటర్ నుండి 875క్యూసెక్కులు,1వబ్రాంచి కెనాల్‌ద్వారా 70 క్యూసెక్కులు, లో లెవల్ స్లూయిస్ ద్వారా 70 క్యూసెక్కులు,హైలెవల్ కెనాల్ ద్వారా 160 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1105 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.


**లింకు డాక్యుమెంటు పోయినది**

మంచాల ప్రసాద్ తండ్రి లేట్ వెంకటేశ్వర్లు నాయుడు పేరిట కావలి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో నెం:731/ 2012, 3417/2016, 4274/2017 మరికొన్ని రిజిస్టరు కాబడిన జలదంకిలోని ఇంటి స్థలం తాలూకు లింక్ డాక్యుమెంట్లు జెరాక్స్ కొరకు వెళుతుండగా కావలి వైకుంఠపురం సెంటర్ నందు తేది 03.01.2025న పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు. సెల్: 9381489789


## ఘనంగా మంత్రి నారా లోకోష్ జన్మదిన వేడుకలు



**రాపూరు,జనవరి23ప్రభాతవార్త :** రాష్ట విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం రాపూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యలయం ఆవరణలో తెలుగుదేశం పార్టీ నాయకులు లోకేష్ జన్మదినం సందర్భంగా భారీ కేక్ ఏర్పాటు చేసి దానిని కట్ చేసి పార్టీ నాయకులకు పంచి పెట్టారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చేందాలని ఆకాంక్షించారు. మం డలపార్టీ ఆధ్యక్షుడు దందోలువెంకటేశ్వరరెడ్డి,నాయకులు నల్లవడ్ల వెంకటరమణారెడ్డి,మూరంరెడ్డి మధుసూ ధన్‌రెడ్డి,డాక్టర్ వేణుగోపాల్,తూమాయి సర్పంచ్‌పైడిపూల చంద్రమోహన్ ,కూకాటీ పెంచలయ్య, పుల్లయ్య, చంద్ర,పుల్లయ్య,కూకాటీ పెంచలయ్య, పుల్లయ్య, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,కార్యకర్తలు వున్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**కలిగిరి,జనవరి23, ప్రభాతవార్త;** తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటిశాఖమంత్రి నారాలోకేష్ జన్మదిన వేడుకలను కలిగిరి టిడిపి పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో తెలుగుదేశం,బిజెపి, జనసేన నాయకులు కలసి తమ ఆనందాలను పంచుకున్నారు. బ్రదేకేకును కోసి పలువురు ఒకరికొకరు తినిపించుకుంటూ తమ ఆనందాలనుపలువురుతో పంచుకున్నారు. ఈకార్య క్రమంతో టిడిపి నాయకులు, కార్యకర్తలు అబిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కందమూరు గ్రామంలో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కంద మూరు గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రజ లు బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఇంటిలో హారతి ఇచ్చి, నుదుట తిలకం దిద్దిన మహిళలు గ్రామం లోకి స్వాగతం పలికారు. గ్రామంలోని తెలుగు దేశం నాయకులతో కలిసి ఆయన రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పా టు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకుంటున్నరు. నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామని తెలిపారు.

## వి ఎస్ యూ వైస్ ఛాన్సలర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎపిటిపి రీజినల్ డైరెక్టర్ , ఎపిటిడిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్



**వెంకటాచలం,జనవరి 23,ప్రభాతవార్త:** కాకుటూరు లోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ శ్రీ పొట్టి శ్రీరాములు భవనంలో ఎపిటిపి రీజినల్ డైరెక్టర్ , ఎపిటిడిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్. రమణ ప్రసాద్ రాపురి గారు విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్. విజయ భాస్కరరావు గారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

## ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు



**దగదర్తి, జనవరి 23, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను జిల్లా వ్యవసాయా ధికారి వారి కార్యాలయం నుండి సహాయ వ్యవసాయ సంచాల కులు ముత్యాల శేషగిరి స్థానిక మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రహీమ్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమ ంలో మండలంలోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణా లను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. తనిఖీల్లో ఎరువుల నిల్వలు, పురుగు మందుల స్టాక్ వివరాలను పరిశీలించారు. ఎవరైనా డీలర్‌లు అనుమతులు లేని పురుగు మందులు గాని, ఎరువులు అధిక ధరలకు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు పురుగు మందులు అధీకృత డీలర్ల వద్దనే కొనుగోలు చేసి కొని ఖచ్చితంగా తగు రసీదు లు పొందాలని ఈ సందర్భంగా సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి ఆకస్మిక తనిఖీలు మరిన్ని ఉంటాయని బాధ్యులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని సూచించారు.

## కోకా వారిపాళెంలో వైద్యశిబిరం



**వింజమూరు, జనవరి23,ప్రభాతవార్త:** మండలంలోని కోకావారిపాళెంలో చాకలికొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ మురలీధర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది గ్రామంలోని నివాసాలకు వెళ్ళి లార్వా సర్వే, జ్వర పీడితుల సర్వే చేశారు. గ్రామంలో ఒక మహిళ తీవ్ర అనారోగ్యంతో నెల్లూరులోని ప్రవేటు వైద్యశా లలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో అను మానిత డెంగ్యూకేసు నమోదు కావడంతో హుటాహుటిన వైద్య ఆరోగ్య సిబ్బంది మెడికల్ క్యాంప్ నిర్వ హించారు. ఇండోర్ స్పేస్ స్ప్రేయింగ్ , యాంటి లార్వా సై ఫర్ త్రిన్ పిచికారీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ మురళీ ధర్ మాట్లాడుతూ గ్రామంలో జ్వరపీడితులు ఎక్కువగా ఉన్నందున జిల్లా వైద్యాధికారుల ఆదే శాల మేరకు నాలుగురోజులపాటు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి జ్వరాలను అదుపు లోకి తెచ్చేందుకు కృషి చేస్తా మన్నారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి సబ్‌యూనిట్ అధికారి ఎస్.కె.నౌషీద్‌బాబు, సక్కుబా యమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, ఎంఐటిహెచ్ వెంకటేశ్వర్‌రెడ్డి,ఘూస్సీ, చిన్నయ్య, గురవయ్య, మల్లిఖార్జున, జానకి , ఎఎన్ఎంలు విజయమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు, జనవరి23,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, విద్యాశా ఖామంత్రి నారా లోకేష్‌బాబు 42వ జన్మదిన వేడుకలను ఆత్మకూరు మున్సిపాల్టీ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాం శాలలో విద్యార్థులకు భోజనం ప్లేట్లు, మంచినీటి గ్లాసులు, స్వీట్లు అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువగళంతో నవగళం వినిపించి నవశకానికి నాంది పలికి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాధ్యాయానికి తెరలేపిన పసుపుసైన్య సారధి, విద్యాశాఖలో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా విద్యాశాఖ పథకాలకు ఆయా రంగాల్లో విశేష సేవలందించిన మహనీయుల పేర్లు పెట్టి, ఐటి రంగాల్లో వినూత్న మార్పులతో ఆంధ్రరాష్ట్రాన్ని పారిశ్రామిక అభివృద్ధిలో తన మార్కుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, విద్యాశాఖమంత్రి రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలకు నైపుణ్య, అభివృద్ధి , ఉపాధి, విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని ఆత్మకూరు మున్సిపాల్టీ నాయకులు కొనియాడారు. ఆయనకు ఇచ్చిన రెండు శాఖలను , తెలుగుదేశంపార్టీ ఆంధ్రరాష్ట్ర అభివృద్ధిని రెండు భుజాలపై మోస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపాల్టీ నాయకులు , కౌన్సిలర్లు, నారా చంద్రబాబు, నారా లోకేష్ అభిమానులు, వార్డు టిడిపి ఇన్‌చార్జ్‌లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమం



**నెల్లూరు,జనవరి23 ప్రభాతవార్త-విద్య** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమాన్ని గురువారం శ్రీ నేతాజీ విద్యాసంస్థల ఛైర్మన్ ఎంవి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వమించారు. ఇందులో భాగంగా నేతాజీ పైలెట్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినీబై పాస్‌లోని నేతాజీ విగ్రహం వరకు భారీ ర్యాలని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు దేశ స్వాతంత్రం కోసం నేతాజీ 30ఏళ్లకు పైగా అనేక పోరాటాలు సాగించారని, ఇందులోభాగంగానే జైలు జీవితాన్ని సైతం అనుభవించారన్నరు. అంతటి మహోన్నతుని ఆశయసాధనకు యువత పాటుపడదాలని పిలుపునిచ్చారు. విద్యాసంస్థల అధినేత విద్యారత్న నేతాజీ సుబ్బారెడ్డి, డైరెక్టర్ సుబ్రామ్ లు మాట్లాడుతు గత 37 సంవత్సరాలుగా తమ పాఠశాల ఆధ్వర్యంలో నగరంలో ఘనంగా నేతాజీ జయంతిని నిర్వహిస్తున్నామన్నారు. స్వాతంత్ర సాధనకోసం, ప్రత్యేకంగా సైన్యాన్ని ఏర్పాటుచేసుకుని సైన్యాధి పతిగా ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థులు నేతాజీ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తొలుత ర్యాలీని ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. ఈ ర్యాలీ జేమ్స్ గార్డెన్, ఆత్మకూరుబస్టాండు సెంటర్, బోసుబొమ్మ మీదుగా గాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం స్వాతంత్ర సమరయోధుల వేషధారణల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నేతాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు వేదవతి సుబ్బారెడ్డి, డైరెక్టర్ నరేంద్రరెడ్డి, డైరెక్టర్స్ సుబ్రామ్, అలేఖ్య, ఎన్. బలరామయ్య నాయుడు, లక్ష్మణ్, కె.స్పందన, చెంచయ్య, ఎం.రమాదేవి, రమేష్, సుధ, నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## పఠాభి ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదినోత్సవ సంబరాలు



**నెల్లూరు,జనవరి23 ప్రభాతవార్త-విద్య** రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పఠాబిరామిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను నగరంలోని అనేక పాఠశాలల్లో విద్యార్థుల నడుమఅట్టహాసంగా నిర్వహించారు.ఇందులో భాగంగా శెట్టిగుంటరోడ్డులోని వైవిఎం హైస్కూల్, ఆర్‌ఎస్‌ఆర్ ఉన్నతపాఠశాల, నవాబుపేటలోని బివిఎస్ ఉన్నత పాఠశాల, ఏసీ నగర్‌లోని ఎంసిహెచ్ పాఠశాల, వెంకటేశ్వరపురంలోని మున్సిపల్ పాఠశాలల్లో భారీ కేక్స్‌ను కట్‌చేసి వారి అభిమానాన్ని చాటుకున్నా రు. అలాగే విద్యార్థులకు పెన్నులు, అట్టలు, జామెంట్రీ బాక్సుల వంటి పరీక్షా కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వేమిరెడ్డి పఠాబిరామిరెడ్డి మాట్లాడుతు సర్వతోముఖాభివృద్ధికి నారాలోకేష్ కష్టపడి పనిచేస్తున్నారన్నారు. గత నెలలో విదేశాల నుండి రాష్ట్రానికి 100 కంపెనీలన తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కేవలం మంగళగిరికే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యల సాధకునిగా పేరు గాంచారని కోనియాడారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టి పేదలకు ఆరాధ్యులైయ్యారన్నారు. గత వైకాపా హయాంలో ఉపాధ్యాయులతో మరుగుదొడ్లను సెల్ఫ్‌ద్వారా అప్‌లోడ్ చేయించడం , బ్రాందీ షాపుల వద్ద కాపలా వంటి దుస్థితులనుండి ఉపాధ్యాయులను రక్షించాన్నారు. రాష్ట్రంలోని అందరి ప్రజల మన్ననలను అందుకున్న లోకేష్‌ను భవిష్యత్‌లో ముఖ్యమంత్రిగా చూడబోతున్నామని ఆకాంక్షించారు. తొలుత నగరంలోని స్థానిక హరనాథపురం నుండి పప్పులవీధి వరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీవెల్లి పాఠశాల్లో లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకమైన పాలనే డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ లక్ష్యం



నెల్లూరు,జనవరి23 ప్రభాతవార్త-విద్య పాదర్శకమైన పాలలను ప్రజలకు అందించటమే తమ పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సిఎం కొణిదల పవన్‌కళ్యాణ్ లక్ష్యమని జనసేన నేతలు పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీని గుర్తించి పార్టీ శాశ్వస చిహ్నంగా గాజుగుర్తును కేటాయించిన సందర్బంగా గురువారం నగరంలోని స్థానిక గోమతినగర్‌లోని ఆ పార్టీజిల్లా ప్రధాన కార్యాలయంలో పార్టీనేతలను భారీ కేక్‌నుకట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. పార్టీ గుర్తును ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు గత ఎన్నికల్లో కేవలం ఒకే ఒక్క స్థానాన్ని సాధించిన తమ పార్టీ అనేక ఒడి దుడుకులు, అనేక ఇబ్బందులను ఎదుర్కొందన్నారు. అయినా తమ అధినేత విశ్వాసాని కోల్పోకుండా 2024 ఎన్నికల్లో పోటీ చేసి దేశంలోనే ఏ ఇరత పార్టీలకు ఇప్పటివరకు సాధ్యంకాని నూటికి నూరుశాతం ఫలితాలను రాబట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా శ్రేయస్సుకోసం గతంలో ఎవ్వరూ తిరుగని ప్రాంతాలను తిరుగుతూ వారి సమస్యల సాధనకోసం కష్టపడుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పవన్‌కళ్యాణ్ అన్నీ వర్గాల ప్రజల ఆదరాబిమాలను చోరగొన్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంతోపాటూ జిల్లాలోకూడా పార్టీబలోపేతానికి కృషిచేసి , అదినేత ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళతామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్పోరేషన్ ఇన్‌చార్జ్ దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, వెంకటగిరి నాయకులు జంపాల ప్రకాష్, కృష్ణయ్య, శ్రీనివాసులురెడ్డి, కోలా విజయలక్ష్మీ, షేక్‌ఆలియా,అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, ఏటూరి రవికుమార్,కిషోర్‌బాబు, రుషి తదితరులు పాల్గొన్నారు.

## దోమల బెడద తగ్గించేందకు జొన్నవాడలో ఫాగింగ్



**బుచ్చి జనవరి 23 ప్రభాతవార్త** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున గ్రామ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య ఫాగింగ్ చేయించారు. గ్రామంలోని వీధులలో,గుడి సమీపంలో అంతా ఫాగింగ్ చేయించినట్లు ఆయన తెలిపారు.ఎంపిడిఒ శ్రీహరి,విఒపిఆర్‌డి నారాయణరెడ్డి అన్ని గ్రామాల సెక్రటరీలతో సమీక్షించి దోమల నివారణకు ప్రతి గ్రామంలో ఫాగింగ్ చేయాలని సూచించారు.

## ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలి



**కందుకూరు, జనవరి 23, ప్రభాతవార్త** 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం వాక్ థాన్ కార్యక్రమం జరిగింది. ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీఎస్ లక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ పచ్చజెండా ఊపి వాక్ దాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సబ్ కలెక్టర్ ఆఫీసు నుండి ఎన్టీఆర్ సర్కిల్ గవర్నమెంట్ హాస్పిటల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ నందు విద్యార్థులకు మానవ హారంగా ఏర్పడి జాతీయ రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రతా నియమాలు నిబంధనలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాలు అరికట్టాలని కందుకూరు ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తద్వారా అందరికి అవగాహన కల్పించాలని 18 సంవత్సరాలు వయస్సు నిండి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న వారు మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. సీట్లు బెల్టు ధరించాలని, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీఎన్ నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని, ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా వ్యవహరించి ఎవరు కూడా ప్రమాదాల భారిన పడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి సీహెచ్ రాంబాబు, కావలి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మీ బాయి, రవాణా శాఖ సిబ్బంది, వివేక డిగ్రీ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన సోమిరెడ్డి



**నెల్లూరు,జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ విద్యాశాఖ నారా లోకేష్ జన్మదినాన్ని పురష్కరించుకుని, నగరంలోని బాలాజీ నగర్‌లో ఉన్న గీతామయి వృద్ధాశ్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి మాజీ శాసనమండలి సభ్యుడు సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నారా లోకేష్ సేవా సమి తి ఆధ్వర్యంలో జరిగినవేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. ఆశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీచేశారు. చంద్రమోహ న్‌రెడ్డి మాట్లా డుతూ ప్రజలందరి ఆశీస్సులు నారా లోకేష్‌బాబుకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## హిందువుల,కర్మకాండల స్థలం ఆక్రమించారంటు ఫిర్యాదు



**బుచ్చి జనవరి 23ప్రభాత వార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని వవ్వేరు ఏరియాలో కనిగిరి రిజర్వాయర్‌తో పాటు హిందు వులు కర్మకాండలు చేసుకునే స్థలాన్ని ఆక్రమించి పెద్దఎత్తున చర్చి నిర్మిస్తున్నారని వెంటనే కట్టడాలని నిలిపివేయాలని వవ్వేరు గ్రామ ప్రజలు తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లుకి, నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజాకు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.బిజెపినా యకులు రామిశెట్టి మోహన్,కాసా శ్రీనివాసులు పాల్గొన్నారు. మాట్లాడుతు హిందువులు ఉపయో గించు కునే స్థలం ఆక్రమించడం దారుణమని అధికారులు స్పందించి వెంటనే కట్టడా లని నిలిపివేయాలని అన్నారు.

## సిఆర్‌పిఎఫ్ జవానుకు టిడిపి ఆధ్వర్యంలో ఘన నివాళి

**కలిగిరి, జనవరి 23, ప్రభాతవార్త**:కలిగిరి మండం తెల్లపాడుకు చెందిన లింగుంటి వెంకట నరసయ్య డిల్లీలో సిఆర్పీ ఎఫ్ జవాన్‌గా విదులు నిర్వహిస్తూ రెండురోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన మృతికి తెలు గుదేశం, కూటమినాయకులు గురువారం తమ సంతాపాన్ని ప్రకటించారు. టిడిపి మండల అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పార్టీ కార్యాలయంలో సిఆర్‌ఎఫ్ జవాను చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలిఘటించారు. అనంతరంవారి కుటుంబానికికూటమి ప్రభుత్వం తరపున సానుభూతిని తెలియజేశారు.

## రోడ్లను గాలికి వేదిలేసిన గాలి పార్టీ
### - రహదారులకు రూ.35 వేల కోట్లు మంజూరు



**నెల్లూరు,జనవరి 23, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో గత ప్రభుత్వం రోడ్లను అధ్వాన స్థితికి చేర్చిన గాలి పార్టీ వైసీపీ పార్టీ అని,బీజేపీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్ ఎద్దేవ చేశారు. గురువారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్రకార్యాల యంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర రహదారుల అభివృద్ధి, నిర్వహణలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ నెల్లూరు జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ పేర్కొన్నారు. 2019-20 నుంచి 2023-24 వరకు వైసీపీ పాలనలో రాష్ట్ర రహదారులు శోచనీయ పరిస్థితికి చేరుకున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు .ఇదే సమయంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల కొరత లేకుండా చేస్తూ జాతీయ రహదారుల అభివృద్ధి కోసం రూ.35వేల కోట్లు కేటాయించడం విశేషమని అన్నారు. ఈ నిదులతో 2,682 కి.మీ పొడవున కొత్త జాతీయ రహదారులను నిర్మించడమే కాకుండా రాష్ట్ర రహదారులపై ప్రజలకు ఉన్న ఇబ్బందులను దృష్టిఒల ఉంచుకుని 1774 కి.మీ పొడవున రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మారుస్తూ అభివృద్ధి చేశారని ఆయన వివరించారు. ఇదిలా ఉంటే, వైసీపీ ప్రభుత్వం రహదారుల నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రవీణ్ అన్నారు.

## అపస్మా నేతలను సత్కరించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు,జనవరి23 ప్రభాతవార్త-విద్య** జిల్లా సైన్స్ కార్యాలయం అభివృద్ధికి సహకరించడంతోపాటూ సుమారు 85వేల రూపాలయ విలువచేసే సిమెంటు బల్లలను బహూకరించి నందుకుగానూ జిల్లా అపస్మా పాఠశాలల కరస్పాండెండ్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలను అందించి సత్కరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతు విద్యార్థులకు సైన్స్‌పై ఆశక్తి పెంచేందకు అందరూ కృషిచేయ్యాలన్నారు. సైన్స్‌కార్యాలయ అభివృద్ధికి అపుస్మా సహకరించటం సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ చేతులమీదుగా సన్మానం అందుకున్నవారిలో శ్రీ సాయి మహావిద్యాలయ విద్యాసంస్థల అధినేత టి.నారాయణ, విశ్వం విద్యాసంస్థల అధినేత బాలకృష్ణ, ఎస్‌విఆర్ విద్యాసంస్థల అధినేత అందే శ్రీనివాసులు, నెహ్రూనికేతన్ అధినేత కృష్ణారావు, నేతాజీ విద్యాసంస్థల అధినేత నేతాజీ సుబ్బారెడ్డి, అపుస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**బుచ్చి జనవరి 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యాశాఖమంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరపాలక చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,సీనియర్‌నాయకులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి,కనిగిరి రిజర్వాయర్ నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణా పలువురు నాయకులు కేకుకట్ చేశారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశానుసారం ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. యువగళం పాదయాత్ర ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చిన యువనేత నారాలోకేష్ అని వారు కొనియాడారు. ఐటి శాఖా మంత్రిగా రాష్ట్రంలోకి అనేక ఇండస్ట్రీస్ వచ్చేందుకు కృషి చేస్తున్న నారాలోకేష్ బాబుకు వారు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వింజం రామానాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ,కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్,కావలి వెంకటేశ్వర్లు,మైనార్టీనాయకులు షబ్బీర్,సర్దార్, జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య, ఉమయ్యస్వామి, బుచ్చినాయకులు దశరద్, తమ్మిరెడ్డి మల్లికార్జున,కాగులుపాడు నాయకులు శంకర్, కౌన్సిలర్ రహమత్,కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, పఠాన్ మహబూబాషా, మైనార్టీనాయకులు అక్తర్,దళితనా యకులు ఉసురుపాటి ప్రసాద్, రేబాల నాయకులు సదరన్ చానల్ నీటి సంఘం ఉపాధ్యాక్షులురమణారెడ్డి,లఘంతోటి మస్తానయ్య,పెనుబల్లిశ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి,నాగమాంబాపురంనాయకులు వల్లూరు రాఘవరెడ్డి,మల్లారెడ్డి, సాల్మాన్‌పురం నాయకులు రఘురామిరెడ్డి టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావలి ట్రంకురోడ్డుకు మాగుంట పార్వతమ్మపేరు : ఎమ్మెల్యే



**కావలి, జనవరి23 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ మాజీ శాశనసభ్యురాలు, దివంగతనేత మాగుంట పార్వతమ్మ పేరును కావలి ట్రంకురోడ్డుకు నామకరణం చేసేలా జి.ఓ విడుదల కావడంపట్ల కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కావలి నియోజకవర్గానికి అందించిన సేవలను ఎప్పటికి నియోజకవర్గ ప్రజలు గుర్తించుకునేలా కావలి ట్రంకురోడ్డకు మాగుంట పార్వతమ్మపేరు మార్చాలని తాను చేసిన అభ్యర్ధనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించి జి.ఓను గురువారం విడుదల చేసిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కావలి మినీస్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ జి.ఓను ఎమ్మెల్యే దగుమాటి చూపించారు.

## కెసిఏ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందచేసిన ఎమ్మెల్యే



**కావలి, జనవరి23 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని మినీస్టేడియంలో కెసిఏ క్రికెట్ టోర్నమెంట్ కన్వీనర్ ఎంవి సిద్దు ఆధ్వర్యంలో విజేతలకు గురువారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి బహుమతులు అందచేశారు. ఎమ్మెల్యేకు టోర్నమెంట్ కమిటి సభ్యులు ఘనస్వాగతంపలికారు.ఎమ్మెల్యే సరదాగా కొద్దిసేపు క్రికెట్‌ఆడి అందరిని ఉత్తేజపరిచారు. నారా లోకేష్ జన్మదినం సంద ర్భంగా మినీస్టేడియంలో అభిమానుల నడుమ ఎమ్మెల్యే కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి ట్రంకురోడ్డుకు మాగుంట పార్వతమ్మ నామకరణం చేస్తూ జి.ఓ విడుదల కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడును క్రీడా మైదానం అభివృద్ధికి కృషిచేయాలని కోరడం జరిగిందన్నారు.కావలి మినీస్టేడియంలో 30అడుగుల వాకింగ్‌ట్రాక్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామని, క్రీడల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రథమ బహుమతి 1 లక్షరూపాయలు, ద్వితీయ బహుమతి 50వేలు, మూడవ బహుమతి 25వేలు వంతున నగదును అందచేశారు.

## ఏకగ్రీవంగా రెడ్ క్రాస్ కమిటీ ఎన్నిక



**నెల్లూరు, జనవరి 23, ప్రభాతవార్త – కలెక్టరేట్** నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్‌గా వాకాటి విజయ్ కుమార్ రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా చామర్తి జనార్ధన్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కలెక్టర్ ప్రతినిధిగా జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు ఎన్నిక కార్యక్రమం గురువారం ఆయన ఛాంబర్లో నిర్వ హించారు. 9 మంది కమిటీ సభ్యులు హాజరయ్యారు. తొలుత రెడ్ క్రాస్ సెక్రటరీ మస్తానయ్య చైర్మన్, వైస్ చైర్మన్ పేర్లను ప్రతిపాదించవలసిందిగా సభ్యులను కోరారు.చైర్మన్ పదవికి వాకాటి విజయ్ కుమార్ రెడ్డి పేరును గునుపాటి ప్రసాద్ రెడ్డి ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అలాగే వైస్ చైర్మన్ పదవికి చామర్తి జనార్ధన్ రాజు పేరు ను కలిగిరి శ్రీహరి ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రస్తుతం ట్రజరర్‌గా వ్యవహరిస్తున్న సురేష్ కుమార్ జైన్‌ను కొనసాగించాలని సభ్యులు తీర్మానించారు. అనంతరం ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్‌లను సభ్యులు అభినందించారు. చైర్మన్ పదవికి స్వచ్చందంగా రాజీనామా చేయడం వల్ల, కొంతమంది సభ్యులను తొలగించడం వల్ల ఈ ఎన్నిక జరిగిందని డి ఆర్ ఒ తెలిపారు.

## ఘనంగా నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



**దగదర్తి, జనవరి 23, ప్రభాతవార్త** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ,మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు ఆదేశానుసారం బర్తడే వేడుకలు తెలుగు తమ్ముళ్ల ఆధ్వ ర్యంలో భారీగా నిర్వహించారు. భారీ బాణసంచా పేల్చి, దగదర్తి మండల టీడీపీ నేత మాలేపాటి సుధాకర్ చేత కేక్‌ను కట్ చేసి లోకేష్‌బాబు ఇలాంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. జైటీడీపీ.. మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పార్టీ శ్రేణులు నినాదాలతో హోరెత్తించారు.మాట్లాడుతూ నారాలోకేష్ కష్టకాలంలోపార్టీకి అండగానిలబడ్డారని, యువగళంతో ప్రజల్లో విశ్వాసాన్ని నింపి, పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన వ్యక్తిగా నిలిచారని పేర్కొన్నారు.

## సిపిడబ్ల్యు స్కీంను పరిశీలించిన జెడ్పీసీఈఓ విద్యారమ



**కావలిరూరల్, జనవరి23 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయితిపరిధిలోఉన్న సిపిడబ్ల్యుస్కీంద్వారా 54 హ్యాబిటేషన్స్‌కు నీటిసరఫరా కావల్సి ఉండగా 45 హ్యాబిటేషన్స్‌కు నీటిసరఫరా జరుగుతుంది. మిగిలిన 9 హ్యాబిటేషన్స్‌కు సంపులు అడ్డంగా ఉన్నందున నీటిసరఫరా కావడంలేదు. జిల్లా పరిషత్ సీఈఓ విద్యారమ గురువారం పరిశీలించి సంతృప్తి చెందారు. అనంతరం సంబంధిత అధికారులకు తగిన సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగింది. నీటిని నిల్వఉంచకుండా ఎప్పటికప్పుడు సరఫరాచేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుయస్ ఈఈ రెడ్డయ్య, డీఈ లీలాప్రకాష్, ఏఈ సతీష్, ఇన్‌చార్జి ఈఓపీఆర్‌డి అబ్దుల్ సమద్, ఆర్‌డబ్ల్యుయస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు



**చేజర్ల జనవరి 23 ప్రభాతవార్త** మండలకేంద్రమైన చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ బాబు 42 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీనాయకులు రావి పెంచలరెడ్డి, రావి లక్ష్మీనరసారెడ్డి. ఆధ్వర్యంలో కేకు కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రావి కృష్ణారెడ్డి, దామోదర్‌రెడ్డి, అరవగోపిరెడ్డి, తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను భావిముఖ్యమంత్రి అయ్యేలా పాటుపడదాం : ఎమ్మెల్యే



**కావలి, జనవరి23 ప్రభాతవార్త** యువతరం పాదయాత్రతో రాష్ట్రమంత్రి నారా లోకేష్ ప్రజల్లో విశ్వాశాన్ని, ధైర్యాన్ని నింపారని ఆయనను భావి ముఖ్యమంత్రి అయ్యేలా పాటుపడదామని, తెలుగుదేశంపార్టీని బలోపేతం చేద్దామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సంచలన ప్రకటనలు చేశారు. గురువారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ 42వ జన్మదినం వేడుకలను కావలి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. పండుగ వాతావరణాన్ని కల్పించారు. భారీకేక్‌ను కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. రాష్ట్రంలో రాక్షసపాలన అంతమొందించడానికి ప్రజలకు భరోసా, నమ్మకం కల్పించడానికి ఆనాడు నారాలోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టారన్నారు. ప్రజలమద్దతు చూరగొన్నారన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారన్నారు. ఎన్‌టిఆర్ మనవడిగా, చంద్రబాబు తనయుడుగా నారాలోకేష్ మంచిపేరుతె చ్చుకు న్నారన్నారు. యువగళం పాదయాత్రచేపట్టి వేలకిలోమీటర్లు తిరిగి ప్రజల కష్టాలను ఆయన స్వయంగా తెలుసుకున్నారన్నారు. వాటిని నేడు పరిష్కారం చూపుతు న్నారన్నారు. టిడిపి కోటిసభ్యత్వాలు అయ్యాయంటే అది లోకేష్ కృషికి దర్పణమన్నారు. సభ్యత్వాలు తీసుకున్నవారిలో ఎక్కువమంది యువత ఉండడం ఎంతైనా అభినందనీయమన్నారు. నారా లోకేష్‌పై రాష్ట్రంలో యువత పెట్టుకున్న ఆశలకు ఈ సభ్యత్వాలే నిదర్శనమన్నారు. రాష్ట్రమంత్రి లోకేష్‌ను భావిముఖ్యమంత్రి చేసే విధంగా తెలుగుదేశంపార్టీని బలోపేతం చేద్దామని ఎమ్మెల్యే దగుమాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మాజీ ఏఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి లీగల్‌సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రముఖన్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు, పోతుగుంటి అలేఖ్య, టిడిపి పట్టణమహిళ అధ్యక్షురాలు అర్షియాబేగం, ఏరియావైద్యశాల డైరక్టర్లు ఆత్మకూరి నాగలక్ష్మి, చవల రామకృష్ణ, ఏఎంసి మాజీ డైరక్టర్ తిరివీధి ప్రసాద్, కండ్లగుంట మధుబాబునాయుడు, టిడిపినేతలు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. నారా లోకేష్ జిందాబాద్ అన్న నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది.

## జాతీయ రహదారి విస్తరణలో నష్ట పరిహారం ఇవ్వాలి రైతులు ఆందోళన



**సీతారామపురం జనవరి 23 ప్రభాతవార్త** మైదుకూరు సింగరాయకొండ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సీతారామపురం మండలంలోని మారంరెడ్డిపల్లి గుండుపల్లి గ్రామాల వద్ద స్థలాలు గృహాలు కొల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించకుండా ఎటువంటి నోటీసులు జారి చేయకుండా రెవిన్యూ అధికారులు పెద్ద సంఖ్యలో పోలీస్ బలగాలతోకూల్చివేత పనులు చేపట్టారు. మాకు పరిహారం చెల్లించకుండా కూల్చడం సరికాదని పోలీసుల్ని అడ్డుకున్నారు.అయినా అధికారులు లెక్కచేయకుండా కూల్చి వేత పనులు చేపట్టారు. రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

## చిన్నారులను, తల్లిదండ్రులను చిల్డ్రన్స్‌హోం లో చేర్పించిన ఐసిడిఎస్ అధికారులు



**బుచ్చి జనవరి 23 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కొత్తమినగల్లు గ్రామంలో వెంకమ్మ,ఆమె భర్త రవి తమ బిడ్డను అమ్ముకు న్నారు అన్న విషయం తెలిసి ఐడిసిఎస్ అధికారులు బుధవారం వారికు టుంబం వద్దకు వెళ్లి వాస్తవా లను తెలుసుకున్నారు.గురువారం తండ్రి రవి తమ బిడ్డను అమ్మలేదంటు వెనుకకు తీసుకొని వచ్చాడు.విషయం తెలుసుకున్నా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమా, ఆశాకార్యకర్త శ్రీదేవి, అంగన్ వాడీ కార్యకర్తల పెంచలమ్మ, ఐసిపిఎస్ బృందం పావని శైలజా సంయుక్తంగా అందరు వెళ్లి పిల్లల్ని చిల్డ్రన్స్‌హోంలో చేర్పిం చారు.అలాగే హెచ్ఐవి బాధితరాలు వెంకమ్మను జిజిహెచ్ హాస్పటల్‌కి తరలించి వైద్యం అందిస్తున్నట్లు సూపర్‌వైజర్ ఉమా తెలిపారు.